


## బైబిల్లో హిజాబ్

హిజాబ్ అనేది కొత్తదేమి కాదు. గతకాలాల్లో సద్గుణ సంపత్తికి ఉదాహరణలుగా నిలిచిన ఏసుక్రీస్తు తల్లి మేరీ మాత వంటి స్త్రీలనే ముస్లిమ్ స్త్రీలు అనుసరిస్తున్నారు. బైబిల్లో దీనికి సంబంధించిన ప్రస్తావనలు క్రింది వాక్యాల్లో కనబడతాయి.

"తలపై కప్పుకోకుండా ప్రార్థించే, భవిష్యత్తు చెప్పే ప్రతి మహిళ తన శిరస్సును అవమానపరుస్తోంది." (కోరింథియన్స్ 11 : 3-6)

"స్త్రీలు సిగ్గులజ్జ సౌశీల్యం కలిగిన దుస్తులు ధరించాలని నేను కోరుతున్నాను. జడవేసిన జుట్టు, బంగారం, ముత్యాలు, ఖరీదైన దుస్తులు కాదు. మంచి ఆచరణలు దైవారాధన చేయాలనుకున్న స్త్రీకి తగినవి." (తిమోతి 2 : 9-10)

## హిజాబ్ ఆత్మవిశ్వాసం

> "నేను అణిచివేతకు గురయినందువల్ల ఈ హిజాబ్ ధరించడం లేదు. నేను సాధికారత పొందాను కాబట్టి ధరిస్తున్నాను."
> జుమానా, 23, మెల్‌బోర్న్

హిజాబ్ వల్ల స్త్రీలలో ఒక వ్యక్తిగా ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. దీని వల్ల స్త్రీ ఆత్మగౌరవం పెరుగుతుంది. జీవితంలో ఏది ముఖ్యమో ఆలోచించే వాతావరణం ఏర్పడుతుంది. బాహ్య సౌందర్యం పట్ల తీవ్రమైన వ్యామోహం వల్ల ప్రమాదకరమైన, అనారోగ్యకరమైన పరిణామాలు చోటు చేసుకోవచ్చు. కొందరు మహిళలు సమాజ ప్రమాణాలకు అనుగుణంగా కనబడ్డానికి ప్రమాదకరమైన పరిస్థితులను కూడా ఆహ్వానించవచ్చు. హిజాబ్ వల్ల అలాంటి మానసిక, శారీరక నష్టాలను నివారించవచ్చు.

## హిజాబ్

- సామాజిక కార్యకలాపాల్లో అడ్డంకి కాదు
- అణిచివేతకు నిదర్శనం కాదు.
- కేవలం స్త్రీలు, సమీప పురుష బంధువులున్న చోట హిజాబ్ అవసరం లేదు.
- పురుషులకన్నా స్త్రీలు తక్కువ అనడానికి చిహ్నం కాదు.
- స్త్రీ తన భావాలు ఆలోచనలు ప్రకటించడానికి అడ్డంకి కాదు.
- విద్యాజ్ఞానాలు పొందడానికి, కెరీర్‌లో ఎదగడానికి అడ్డంకి కాదు.
- ఇది మొబైల్ జైలు కాదు
- ఇది ముస్లిమేతరులపట్ల ప్రతిఘటన, వ్యతిరేకత, సవాలు వంటిది కాదు.
- ఇది కొత్తదేమీ కాదు, చరిత్రలో అనేకమంది సద్గుణశీలం కలిగిన స్త్రీలు పాటించారు.
- ఇది సాముదాయిక విలువలకు వ్యతిరేకం కాదు. వ్యక్తి ఏమి ధరించాడన్న విషయం ఆధారంగా ఒక నిర్ణయానికి రాకూడదని, వస్త్ర ధారణ ఆధారంగా వివక్ష పాటించరాదని సాముదాయిక విలువలు నిర్దేశిస్తున్నాయి.
- భయపెట్టడానికో లేక సంఘవ్యతిరేక వైఖరితోనో హిజాబ్ ధరించడం జరగడం లేదు.

## ముస్లిమ్ మహిళలు హిజాబ్ గురించి ఏమంటున్నారు?

"నేను 17 సంవత్సరాలవయసు నుంచి ధరిస్తున్నాను. అంతకన్నా ముందు నుంచి ధరిస్తే బాగుండేదని ఇప్పుడనిపిస్తోంది" - ఫతేన్, 27, మెల్‌బోర్న్

"హిజాబ్ ధరించడానికి సిద్ధమయ్యాము కాబట్టి ధరించడం కాదు, హిజాబ్ ధరించే అదృష్టం దక్కింది కాబట్టి ధరిస్తున్నాము" మదీనా, 22, మెల్‌బోర్న్

"హిజాబ్ నా స్వేచ్ఛకు చిహ్నం. పురుషులు, మీడియాల కోరికలవల్ల జనించే అణిచివేత కాదిది". నుసైబా, 45, మెల్‌బోర్న్

"నేను హిజాబ్ ధరించడాన్ని ఇష్టపడతాను. నేనిది దేవుని కోసం చేస్తున్నాను. ఈ విషయం గుర్తొస్తే ఎంతో సంతోషంగా ఉంటుంది."

- ఆయేషా 13, మెల్‌బోర్న్

"దీని వల్ల నా లక్ష్యాలగురించి అవగాహన పెరుగుతుంది. కెరీర్ నిర్మించుకోవడంలోను, స్కూలుకెళ్లడంలోను ఎలాంటి ఇబ్బంది లేదు. పురుషుల కామదృష్టి సమస్య లేదు. నా బాహ్య రూపంపై ఆధారపడి కాకుండా, నా ఆలోచనలు, వ్యక్తిత్వంపై ఆధారపడి ఇతరులు నా గురించి ఒక నిర్ణయానికి వచ్చేలా చేస్తుంది. - ఫ్లావియా 22, అమెరికా

నా శరీరం నా ఇష్టం. నేను ఏం ధరించినా ఇతరులకు వివరణ ఇవ్వ వలసిన అవసరం లేదు. ఇది నా మతంలో భాగం. ఇది ధరించడం వల్ల నేనేమీ తక్కువైనట్లు కాదు. - యాస్మీన్, 21, ఆస్ట్రేలియా.

## ముగింపు

సృష్టికర్త పట్ల విధేయత చూపడమే హిజాబ్ ధరించడమంటే. ఇది స్వాభిమానం, హుందాతనాలకు నిదర్శనం. కోట్లాది ముస్లిమ్ మహిళలు ప్రపంచంలో హిజాబ్ ధరిస్తున్నారు. హిజాబ్ అణిచివేత కానేకాదు. పైగా ఇది స్వేచ్ఛకు, స్వచ్ఛతకు, ముఖ్యంగా విశ్వాసానికి సంకేతం. ఇస్లామ్ బోధనల్లో స్త్రీలను గౌరవించడం ముఖ్యమైన బోధన. హిజాబ్ దానికి ఒక నిదర్శనం. నిజమైన సమానత్వం ఎప్పుడు వస్తుందంటే, స్త్రీలు ప్రదర్శన ద్వారా మాత్రమే విలువ పొందడం అంతమైనప్పుడు వస్తుంది.

సంప్రదించండి
ఇస్లామిక్ ఇన్ఫర్మేషన్ సెంటర్
040 - 6832 7832 - Hyderabad

మౌలిక విషయాలు
తెలుసుకుందాం

040 - 6832 7832
Toll Free 1800 572 3000
www.discovertruepath.com
You Tube : DiscoverTruePath

# హిజాబ్ అంటే ఏమిటి?

అరబీలో "హజబ" అన్న మూలపదం నుంచి హిజాబ్ అన్న పదం వచ్చింది. ఈ పదానికి అర్థం దాచిపెట్టడం, లేదా కప్పిపెట్టడం అని అర్థం.

> పురుషులు కూడా తమ ఆత్మగౌరవం హుందాతనంతో కూడిన, శరీరావయవాలను కప్పిపుచ్చే, వదులైన దుస్తులను ధరించటం ఎంతో అవసరం.

ఇస్లామీయ పరిభాషలో యుక్తవయస్సుకు చేరుకున్న తర్వాతి నుంచి ముస్లిమ్ మహిళ ధరించవలసిన వస్త్రధారణ నియమాన్ని హిజాబ్‌గా పిలుస్తారు. హిజాబ్ అంటే పూర్తి దేహాన్ని, ముఖం చేతులు తప్ప మిగిలిన శరీరాన్ని కప్పి ఉంచడం. కొందరు తమ ముఖాన్ని, చేతులను కూడా కప్పుకుంటారు. దీన్ని బురఖా లేదా నికాబ్ అంటారు. అందరు మహిళలు ఉన్నప్పుడు, సమీప మగబంధువులు మాత్రమే ఉన్నప్పుడు హిజాబ్ అవసరం లేదు. నిజానికి హిజాబ్ అనేది కేవలం బాహ్య వస్త్రధారణకు సంబంధించినది మాత్రమే కాదు. లజ్జ, మాట్లాడే పద్ధతి, హుందాతనాలకు సంబంధించినది. ఇవి పురుషులు కూడా పాటించవలసినవే.

## హిజాబ్ అంటే దైవవిధేయత

హిజాబ్ వల్ల అనేక లాభాలున్నప్పటికి, ముఖ్యంగా దైవాదేశాలను అనుసరించడానికి హిజాబ్ ధరిస్తారు. ఇది దైవవిధేయతకు చిహ్నం. ఇది ధార్మిక విశ్వాసాన్ని ప్రతిఫలిస్తుంది. దివ్యఖుర్ఆన్ ఈ విషయమై ఏమందంటే:

> విశ్వాసుల యొక్క స్త్రీలకు తమ దుప్పట్ల కొంగులను తమపై వ్రేలాడ తీసుకోమని చెప్పు. (దివ్యఖుర్ఆన్ : 33 : 59)

> స్త్రీలు పురుషుల కన్నా తక్కువన్న భావం ఏదీ హిజాబ్‌లో లేనేలేదు.

మనుష్యులకు ఏది అవసరమో అత్యంత వివేకవంతుడైన దేవునికి బాగా తెలుసు. అందుకే మానవాళి ప్రయోజనం కోసం హితబోధను పంపాడు. దైవవిధేయతకు సంబంధించిన ఇతర ఆచరణ మాదిరిగానే హిజాబ్ ధరించడం కూడా దైవసాన్నిహిత్యానికి సాధనమవుతుంది. హిజాబ్ ధరించిన వ్యక్తిలో సంతృప్తికి, ఆత్మతృప్తికి కారణమవుతుంది.


## హిజాబ్ లజ్జకు నిదర్శనం

ఇస్లామ్ సిగ్గులజ్జలను ప్రోత్సహిస్తుంది. సమాజంలో అనైతికతను అదుపు చేస్తుంది. ఈ లక్ష్యసాధనలో హిజాబ్ కూడా ఒక సాధనంగా ఉపయోగపడుతుంది.

> ప్రవక్తా! విశ్వసించిన పురుషులకు తమ చూపులను కాపాడుకోండి అనీ తమ మర్మాంగాలను రక్షించుకోండి అనీ చెప్పు. ఇది వారికి ఎంతో పరిశుద్ధమైన పద్ధతి. వారు చేసే దానిని గురించి అల్లాహ్‌కు బాగా తెలుసు. ప్రవక్తా! విశ్వసించిన మహిళలకు ఇలా చెప్పు, తమ చూపులను కాపాడుకోండి అని, తమ మర్మాంగాలను రక్షించుకోండి అని, తమ అలంకరణను ప్రదర్శించవలదని-దానంతట అదే కనిపించేది తప్ప- తమ వక్షస్థలాలను ఓణీ అంచులతో కప్పుకోవాలని, వారు తమ అలంకరణను వీరు తప్ప మరెవరి ముందూ ప్రదర్శించకూడదని. (దివ్యఖుర్ఆన్: 24:30-31)

పైన పేర్కొన్న దివ్యఖుర్ఆన్ వాక్యాల్లో ముందుగా పురుషులను ఉద్దేశించి చూపులను క్రిందికి వాల్చుకొమ్మని చెప్పడం జరిగింది. తమ సిగ్గులజ్జలను కాపాడుకోవాలని కూడా చెప్పడం జరిగింది. దీన్ని బట్టి ఈ నియమాలు కేవలం స్త్రీలకు మాత్రమే విధించారని చెప్పడం తప్పని రుజువవుతుంది.

> బహిరంగంగా లజ్జ లేని దుస్తులు ధరించడాన్ని, లైంగిక చేష్టలను ఇస్లామ్ నిరోధిస్తుంది. కాని ఇస్లామ్ మనిషి ప్రవృత్తికి అనుగుణమైన ధర్మంగా, భార్య భర్తల మధ్య ఏకాంతంలో సహజమైన ప్రేమ, సాన్నిహిత్యాలను ప్రోత్స హిస్తుంది



## హిజాబ్ ఒక రక్షణ

హిజాబ్ వెనుక ముఖ్యమైన ఉద్దేశ్యం లైంగిక ఆకర్షణను తగ్గించడం ద్వారా సమాజంలో నైతిక పతనాన్ని అడ్డుకోవడం. హిజాబ్ అనేక విధాలుగా సముదాయాల్లో, కుటుంబాల్లో స్థిరత్వాన్ని సాధించడం ద్వారా స్త్రీలను, పురుషులను, సమాజాన్ని కాపాడుతుంది.

- అనవసరం చేష్టల నుంచి కాపాడుతుంది.
- కామదృష్టి నుంచి, వికృత పోకడల నుంచి స్త్రీలకు రక్షణనిస్తుంది.
- స్త్రీలపై లైంగిక దాడులు తగ్గించడానికి చాలా వరకు ఉపయోగ పడుతుంది.
- ఆకర్షణ కారణంగా స్త్రీలపై జరిగే మోసాలను తగ్గిస్తుంది.
- వాంఛలు, నష్టదాయకమైన కోరికల నుంచి రక్షణ ఇస్తుంది హిజాబ్.

మహిళల స్త్రీత్వాన్ని ప్రోత్సహిస్తుంది. హిజాబ్ స్త్రీత్వాన్ని అణిచివేయదు. స్త్రీలకు హుందాతనాన్ని, ఆత్మగౌరవాన్ని ప్రసాదిస్తుంది. బాహ్య ఆకారాన్ని బట్టి కాక ఒక వ్యక్తిగా వారికి గుర్తింపు నిస్తుంది. సదాచరణలు, జ్ఞానసంపత్తి, సామాజిక సేవతత్పరత వంటి అర్థవంతమైన ప్రమాణాల ఆధారంగా స్త్రీలకు తమ వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దుకునే అవకాశాన్నిస్తుంది. బాహ్యంగా ఎలా కనబడుతున్నారు? అన్నది ముఖ్యంకాదు.

## హిజాబ్ హుందాతనానికి నిదర్శనం

ఎంత సంపాదిస్తున్నారన్న వాణిజ్య ప్రమాణాల ఆధారంగా విలువలు నిర్ధారించే స్థితిని తొలగిస్తుంది.

> దేవుని దృష్టిలో స్త్రీపురుషులు సమానులంటే, ఇరువురు ఒకేవిధంగా ఉండాలని అర్థం కాదు. వారు పోషించే విభిన్న పాత్రలు, బాధ్యతల్లో ఇది స్పష్టంగా తెలుస్తుంది.

నోబుల్ బహుమతి గ్రహీత తవక్కుల్ కర్మాన్, ఎమన్‌లో విప్లవానికి తల్లి వంటి వారు. ఆమెను పాశ్చాత్య జర్నలిస్టులు హిజాబ్ గురించి ప్రశ్నిస్తు, హిజాబ్ ఆమె తెలివితేటలకు, విద్యాజ్ఞానాలకు పొంతన లేనిదిగా కనబడుతుందని అన్నారు. ఆమె జవాబిస్తూ "మనిషి చరిత్ర ప్రారంభంలో దాదాపు నగ్నంగా ఉండేవాడు. తెలివితేటలు పెరిగి, జ్ఞానం పెంపొందిన తర్వాత దుస్తులు ధరించడం మొదలుపెట్టాడు. నేను నేడు ఎలా ఉన్నానన్నది? ఏమి ధరిస్తున్నానన్నది మనిషి సాధించిన నాగరికత, ఆలోచనలఔన్నత్యానికి నిదర్శనం. ఇది వెనుకబాటు కాదు. దుస్తులను వదిలేయడమే ప్రాచీన కాలానికి తిరిగి పోవడం వంటిది" అన్నారు.

## హిజాబ్ అంటే గౌరవం

నేడు అనేక సముదాయాల్లో మహిళలకు చిన్నప్పటి నుంచి వారు ఎంత అందంగా ఉన్నారో అంత విలువైన వారన్న భావం కలిగిస్తున్నారు. అందువల్ల మహిళలు తప్పనిసరిగా అహేతుకమైన, అసంబద్ధమైన సౌందర్య ప్రమాణాలను అనుసరించక తప్పడం లేదు. ఆ విధంగా సమాజంలో ఎదురయ్యే ఒత్తిడిని ఎదుర్కోవడానికి ప్రయత్నిస్తున్నారు. ఇతరుల అభిలాషలకు అనుగుణంగా మారడానికి శ్రమిస్తున్నారు. ఇలాంటి కృత్రిమమైన వాతావరణంలో, బాహ్య సౌందర్యానికే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నప్పుడు వ్యక్తి అంతర్గత సౌందర్యం గురించి పట్టించుకోవడమే లేదు. కాని ఇస్లామ్ మాత్రం అంతర్గత సద్గుణాలు, వ్యక్తిత్వం, సదాచరణల ఆధారంగానే వ్యక్తికి విలువ లభిస్తుందని బోధిస్తుంది. పుట్టుకతో లభించే అందం, రూపాల ఆధారంగా విలువ ఉండదని స్పష్టం చేస్తుంది. ఇస్లామీయ సమాజంలో స్త్రీ గుర్తింపు పొందడానికి తన అందచందాలను ఉపయోగించవలసిన అవసరం లేదు. హిజాబ్ వల్ల బాహ్య రూపానికన్నా అంతర్గత గుణగణాలకే ఎక్కువ ప్రాముఖ్యం లభిస్తుంది. సద్గుణాలు, లజ్జ, తెలివితేటలు వంటి గుణగణాలు హిజాబ్ వల్ల గుర్తింపుకు ముఖ్య సాధనాలవుతాయి.

హిజాబ్ లేదా బురఖా ధరించే ప్రతి స్త్రీ ఒక ప్రత్యేక వ్యక్తి. బురఖా ధరించే మహిళలందరు ఒకేవిధమైన వస్త్ర విశేషం ధరిస్తున్నారు కాబట్టి అందరూ ఒకేవిధమైన వారన్నట్లు చెప్పడం సరికాదు.